ప్రజాశక్తి
బుధవారం 8 జనవరి 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

సంక్రాంతి పండుగ నేపథ్యంలో జిల్లాలో ఎక్కడా కూడా కోడిపందాలు నిర్వహించకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరు వారి చాంబర్‌లో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో జంతుహింస నివారణ చట్టం అమలుపై ఎగ్జిక్యూటీవ్ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లా డుతూ సంక్రాంతి పండుగకు గ్రామాల్లో కోడిపందాలు నిర్వహించడం నేరమన్నారు. కోడిపందాలు జరగకుండా గ్రామాల్లో అవ గాహన కల్పించాలన్నారు. పశు సంవర్ధకశాఖ జాయింట్ డ్కెరెక్టర్ రమేష్ నాయక్, ఏఎస్పీ సౌజన్య, డిఎఫ్ఓ మహబూబ్‌బాషా, జడ్పీ సీఈవో విద్యారమ, డిపివో శ్రీధర్‌రెడ్డి, ఏడి మాధవీలత ఉన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఓ ఆనంద్

'రెడ్‌క్రాస్'లో 'ఛీ'ఫ్ రాజకీయాలు..!

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సామాజిక ఉద్యమం భాగంలో ఏర్పడ్డ సంస్థ. ఉన్నతాదికారులు, ఉన్నత బావాలు..సామాజిక అవగాహన...సేవ చేయాలనే ఆలోచన...ఇది ఆ సంస్థ ప్రత్యేకత. దేశవ్యాపితంగా దిగ్విజయంగా సాగుతోన్న రెడ్ క్రాస్ నెల్లూరులో చీఫ్ రాజకీయాలు చోటు చేసుకున్నాయి. అన్ని రంగాల్లో లాగే రెడ్ క్రాస్‌లోనూ రాజకీయాలు చొరబడ్డాయి.. నెల్లూరు నారాయణ ఆస్పత్రిలో కేన్సర్ ఆసుపత్రి ఏడ్డాకా ...టిడిపి, వైసిపి నేతల మధ్య ఆధిపత్య పోరుకా.. తెలీదు కాని దేశంలోనే మంచిపేరు తెచ్చుకున్న నెల్లూరు రెడ్‌క్రాస్ ఇప్పుడు రోడ్డున పడింది. ఆ సంస్థ చైర్మన్, ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం తన పదవికి రాజీనామా చేశారు. నేడు మధ్యాహ్నం 4 గంటలకు కలెక్టర్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. నూతన చైర్మన్ ఎన్నిక జరగనుంది. వైసిపి బాటలోనే టిడిపి నేతలు నడుస్తోన్నట్లు కనిపిస్తోంది. ఈ వ్యవహారంతో రెడ్‌క్రాస్‌లో సేవలు పొందుతోన్న వందలాది మంది ఢీలాపడుతున్నారు..

-చైర్మన్ 'పర్వతరెడ్డి' రాజీనామా
-'నారాయణ' కేన్సర్ ఆస్పత్రి కోసమేనా
-వైసిపి బాటలోనే నడుస్తోన్న టిడిపి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు రెడ్ క్రాస్‌కు రాజకీయ చీడపట్టుకుంది. ఎన్నో ఏళ్లుగా సేవే మార్గంగా నడుస్తోన్న ఈ సంస్థ జిల్లాలో ఎందరో అభాగ్యులు, పేదలు, సాధారణ, మధ్య తరగతి ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించింది. నెల్లూరు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాపితంగా 13 ప్రాజెక్టులు దిగ్విజయంగా సాగుతున్నాయి. అందులో ప్రధానంగా పొదలకూరు రోడ్డులోని జక్కా సుజాతమ్మ కేన్సర్ ఆసుపత్రి , బ్లడ్ బ్యాంక్, మానసిక వికలాంగుల పిల్లల శిక్షణ కేంద్రం, వ్యాక్సినేషన్ (యాంటీ రేబీస్) జనరిక్ మెడిసన్ షాపులు, గాంధీ ఆశ్రమం,. హెఐవి క్లినిక్, ఫీజర్ బాక్స్‌లు, జూనియర్ రెడ్ క్రాస్ పాఠశాల పిల్లలకు శిక్షణ, యూత్ రెడ్ క్రాస్ కాలేజీ పిల్లకు శిక్షణ, ప్రాథమిక చికిత్స శిక్షణ కేంద్రం, డిజాస్టర్ మేనేజమెంట్ సెంటర్‌లను రెడ్ క్రాస్ నడుపుతోంది. ఇక్కడ సభ్యులు ఎప్పటి నుంచో ఏ రాజకీయ పార్టీల్లో ఉన్నా, ఏ సంస్థల్లో ఉన్న సేవా భావంతో రెడ్ క్రాస్‌ను నడుపుతున్నారు. కేన్సర్ ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్ దేశంలోనే మంచి పేరు తెచ్చుకుంది. జిల్లా వ్యాపితంగా ఎందరో పారిశ్రామికవేత్తలు, నగర పెద్దలు భారీగా విరాళాలు అందించారు. దాతల సహకారం, సేవ చేయాలనే వ్యక్తుల సంకల్ప బలంతో రెడ్ క్రాస్ నడుస్తోంది..

'పర్వతరెడ్డి' ప్రత్యేక చొరవ..!

కృష్ణచైతన్య విద్యా సంస్థల చైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారనే చెప్పాలి. తొలిసారి ఎన్నికైన తరువాత అనేక సేవా కార్యక్రమాలు చురుగ్గా చేపట్టారు. కరోనా సమయంలో ఎందరో అబాగ్యులకు ఆయన నేతృత్వంలో పెద్ద ఎత్తున భోజనం, మాస్క్‌లు, అల్పాహారంతోపాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. . కరోనాతో చనిపోతే సొంత బిడ్డలే దగ్గరకు రాని సమయంలో రెడ్ క్రాస్ సభ్యులు, ప్రధానంగా చంద్రశేఖర్‌రెడ్డి దహన సంస్కారాలు చేశారు.. బ్లడ్ డోనేషన్ క్యాంపులు విస్తరించారు. అనేక మంది నిరుపేదలకు , అబాగ్యులను రెడ్ క్రాస్ బ్లడ్‌బ్యాంక్ ఆదుకుంది. ప్రకృతి వైపరీత్యాలు తుపాన్లు, వరదలు సంభవించినప్పుడు భోజనం, వస్తువులు, వంటి సదుపాయాలు కల్పించారు. రెండో సారి రెడ్ క్రాస్ చైర్మన్‌గా ఎన్నికైన నాటికి ఆయన రాజకీయాల్లో చేరారు. వైసిపికి దగ్గరకావడంతోపాటు, ఎంఎల్‌సిగా ఉన్నారు. వైసిపిలో కీలకంగా మారారు. ఇటీవల ఆయన నెల్లూరు నగర వైసిపి అధ్యక్షులుగానూ ఎన్నికయ్యారు. రెడ్ క్రాస్‌లో సభ్యులు, కమిటీ సభ్యులు అందరూ ఏదొక రాజకీయపార్టీకి అనుకూలంగానే ఉంటున్నారు. బయట మాత్రమే రాజకీయాలు చేస్తూ, రెడ్ క్రాస్‌లో మాత్రం అందరూ సేవా మార్గంగా సాగుతున్నారు..

'నారాయణ' కేన్సర్ ఆస్పత్రి కోసమేనా..?

నారాయణ మెడికల్ కాలేజీలో కేన్సర్ ఆస్పత్రి ఏర్పాటుకు ప్రయత్నాలు సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇది రావాలంటే ఆంకాలజీ రేడియాలజీ , సర్జికల్, మెడికల్ తప్పని సరిగా ఉండాల్సి ఉంటుంది. ఇవి ప్రస్తుతం నారాయణ ఆసుప్రతి వద్ద లేవని సమాచారం. . ఇందుకోసం నెల్లూరు కేన్సర్ ఆసుపత్రిలో ఎంఒయు కుదుర్చుకోడానికి ప్రయత్నాలు చేసినట్లు తెలిసింది.. ఈ నేపథ్యంలో చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డితో ఆస్పత్రి నిర్వాహకులు మాట్లాడినట్లు , అందుకు ఆయన కొంత సమయం అడిగినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో చంద్రశేఖర్‌రెడ్డిని చైర్మన్ పదవి నుంచి తొలిగిస్తే నారాయణ మెడికల్ కాలేజీ (కేన్సర్ ఆస్పత్రి)కి , రెడ్ క్రాస్ కేన్సర్ ఆసుపత్రికి ఎంఒయు కుదురుతుందని భావించి, ఆఘమేఘాలపై ప్రభుత్వం తరపున పావులు కదిపినట్లు సమాచారం. డిసెంబర్ 27న రాష్ట్ర కేంద్రం నుంచి ఉత్తర్వులు విడుదలయ్యాయి. . రాజకీయాలకు సంబంధం ఉన్న వ్యక్తి చైర్మన్ పదవికి అనర్హుడనే ఆదేశాలు పంపారు. వైసిపి, టిడిపి రాజకీయ కీచులాట... లేదా నారాయణ కేన్సర్ ఆసుపత్రికి రూట్ క్లియర్ చేసుకోడానికా అనే సందేహాలు కొనసాగుతున్నాయి. రెడ్ క్రాస్ వంటి సంస్థల్లో రాజకీయ వివాదలు ఏ మాత్రమూ సరైంది కాదని నగర ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం ఇలా అడ్డదారిలో అనేక విషయాల్లో వ్యవహరించిందనే విమర్శలు ఎదుర్కొంది. ఇప్పుడు టిడిపి అదే బాటలో పయనిస్తున్నట్లు కనిపిస్తోంది...



నెల్లూరులో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నడుస్తున్న కేన్సర్ ఆస్పత్రి

చైర్మన్ రాజీనామా..

నేడు కలెక్టర్‌తో సమావేశం

రెడ్ క్రాస్ చైర్మన్ పదవికి పి. చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం రాజీనామా చేశారు. తాను సభ్యుడిగా కొనసాగుతానని ప్రకటించారు. నేడు సాయంత్రం కలెక్టరేట్‌లో కలెక్టర్ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మొత్తం 15 మంది రెడ్ క్రాస్ సభ్యులున్నారు. వీరు నూతన చైర్మన్‌ను ఎన్నుకోనున్నారు. టిడిపి అనుకూలమైన వ్యక్తిని చైర్మన్‌గా నిలుపుతారని తెలుస్తోంది. రైస్‌మిల్లర్ అసోసియేషన్ నాయకులు యాలమూరి రంగయ్యనాయుడు పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. రెడ్ క్రాస్‌లో ఇంకెన్ని రాజకీయాలు చూడాలో..

10న వ్య.కా.సం సదస్సు

ప్రజాశక్తి-నెల్లూరు

సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు నగరంలో జరగనున్న నేపథ్యంలో ఈ నెల 10వ తేదిన వ్యవసాయ కార్మిక సంఘం సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య తెలిపారు. మంగళవారం నగరంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లోని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సంఘం కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు ఉద్యమాల పురిటి గడ్డ మన నెల్లూరులో ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర మహాసభల జయప్రదం కోరుతూ తోటపల్లి గూడూరు మండలం నరుకూరు సెంటర్‌లో 10న వ్యవసాయ కార్మికుల సమస్యలపై భూమి-ఉపాధి-వ్యవసాయ కార్మికుల స్థితిగతులు అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సుకు ముఖ్య అతి థులుగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ,వెంకటేశ్వర్లు, సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమ రాజు పాల్గొంటారన్నారు.సదస్సుకు చెందిన కరపత్రాన్ని వ్యవ సాయ కార్మిక సంఘం నాయకులు ఆవిష్కరించారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, జిల్లా సహాయ కార్యదర్శి పచ్చ మధు, జిల్లా కమిటీ సభ్యులు కాల్ తి రెడ్డి రమణమ్మ, సిపిఎం టిపి గూడూరు మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా,మండల కమిటీ సభ్యులు ,బండి శౌరి ,రాధయ్య ఉంద్రాళ్ల శ్రీనివాసులు, కొండయ్య, వెంకటసుబ్బయ్య ఉన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

పలుచోట్ల పొలం పిలుస్తోంది..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

నత్రజని ఎరువులు అధికంగా ఉపయోగిస్తే ధాన్యం దిగు బడి తగ్గుతుందని మండల వ్యవసాయాధికారి వివి శిరీ ష రాణి వెల్లడించారు. మంగళవారం తోటపల్లిగూడూ రు మండలం సౌత్ ఆములూరు, చింతోపు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాలు నిర్వహించారు. సంద ర్భంగా శిరీష రాణి మాట్లాడుతూ అధిక నత్రజనీ ఎరు వు వాడకం తగ్గించాలని సూచించారు. గ్రామ వ్యవసాయ స హాయకులు కావేరి ఎంపీఇఒ కుసుమ, రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



తోటపల్లి గూడూరులో..

ప్రజాశక్తి-కందుకూరు

మండలంలోని కోవూరు, పందలపాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో మంగళవారం జరిగినది.ఎఒ రాము మాట్లాడుతూ రైతులు ఎక్కువగా పొగాకు సాగు మీద మొగ్గ చూపుతున్నారు. కావున పొగాకు తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు అయిన శనగ, నువ్వు, పెసర,ధనియాలు ఇతర పంటలు వేసుకోవాలన్నారు. ఒక పంటలో నష్టం వస్తే వేరే పంటలో ఆదాయం తీసుకోవచ్చుని తెలిపారు. మార్కెటింగు శాఖ నుండి బి.ప్రవీణ్,కోవూరు, పండలపాడు గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం.నాగరాజు, జి.రోజీ పశు సంవర్ధక సహాయకారి వి.వేణు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవన నిర్మాణాలను పూర్తి చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి గుడ్లూరు రూరల్ :గత ప్రభుత్వంలో నిర్మించిన, ఆరోగ్య ఉప కేంద్రం, ఆర్‌బికె కేంద్రాలు అసంపూర్తిగా మిగిలిపోయాయి. వెంటనే వాటిని పూర్తి చేసి ప్రజలకు సౌకర్య కేంద్రాలుగా చేయాలని సిపిఎం చేవూరు శాఖ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. లక్షల ఖర్చు పెట్టి, బిల్డింగులు నిర్మించినప్పటికీ, పూర్తి చేయని కారణంగా, ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడటం లేదని, ఎంఎల్ఎ ఇంటూరి గేశ్వరరావు చొరవ చూపి వాటిని విని యోగంలోకి తేవాలని సిపిఎం నాయకులు, నూతల పాటి వెంకటేశ్వర్లు, ఇరువురి బ్రహ్మయ్య దన్యాసి పిచ్చయ్య, చేవూరు రాజగోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




కోర్టు ఆదేశాలు బేఖాతర్..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :పొలాల్లోకి వెళ్లేందుకు దారి చూపాలంటూ హై కోర్టు ఇచ్చిన ఆదేశాలను అధికారులు బేఖాతార్ చేస్తున్నారని రైతు మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా ఎదుట వాపోయారు. చిన్న చెరుకూరు పరిధిలో ని 231/4, 231/3 సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు లేఅవుట్ వేసి ప్లాట్లను విక్రయించారు. గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా వేసి వాటిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశం చినా చ ర్య లు తీసుకోలేదని బాధిత రైతు రాఘవరెడ్డి తెలిపారు.సంబంధిత శాఖల అధికారు లు జోక్యం చేసుకొని అనధికార లేఔట్‌లు క్రమబద్ధం చే సి తన పొలంలోకి దారి చూపాలని రాఘవరెడ్డి విజ్ఞప్తి చేశారు.

కృష్ణపట్నంలో వర్క్‌షాప్..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

అదాని కృష్ణపట్నం పోర్టు, అదాని ఫౌండేషన్ ఆధ్వర్యం లో మంగళవారం శానిటేషన్ మేనేజ్‌మెంట్‌పై వర్క్‌షాప్ జరిగింది. అదాని కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్సార్)లో భాగంగా అదాని ఫౌండేషన్ సహకారంతో తమ్మినపట్నం గ్రామ పంచాయి తీ వనరులు, స్వచ్ఛ భారత్ మిషన్ మరియు అదాని ప్రాజెక్టుల సమన్వయంతో గ్రామ శానిటేషన్ మేనేజ్‌మెం ట్‌పై ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు.ముఖ్య అతిథిగా అదాని పోర్టు సిఇఒ జగదీష్ పటేల్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ తమ్మినపట్నం పంచాయతీలో చెత్త సే కరణకు అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాహనం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామంలో చె త్త వేసుకునేందుకు బుట్టలను పంపిణీ చేయడం జరుగు తుందని జగదీష్ పటేల్ తెలిపారు. జి వేణుగోపాల్, కెఎం రామ్, వెంకటేష్ భాస్కర్, రాజేష్ రం జన్, తమ్మినపట్నం గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎన్. సుబ్రమణ్యం గ్రామ పంచాయితీ కార్యదర్శి రమణ య్య వెల్ఫేర్ అసిస్టెంట్ సుబ్రమణ్యం, సిహెచ్ రమేష్ బాబు, సిహెచ్ వెంకటేశ్వర్లు, షఫీ గ్రామస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పోర్టు సిఇఒ

క్రీడల్లో 'టిఆర్ఆర్' విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు

రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నం పుడిమాక బీచ్ లో ఈనెల 4 5 తేదీల్లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పురుషుల బీచ్ హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ లో కందకూరు టీ.ఆర్. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మొదటి సంవత్సరం బిఎ విద్యార్థి జె. నాగ బాబు ప్రకాశం జిల్లా తరపున పాల్గొని తృతీయ స్థానం సాధించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏడుకొండలు నరేంద్ర, ఐక్యూఎసి కో-ఆర్డినేటర్, రాజగోపాల్ బాబు. కళాశాల ఫిజికల్ డైరక్టర్ కరుణ కుమార్ తదితరులు అభినందనలు తెలిపారు.



8న పుస్తక పరిచయ కార్యక్రమం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు చారిత్రక రాజకీయ సాహిత్య సాంస్కృతిక ఆధ్యాత్మిక చరిత్రపై కవి ముప్పవరపు కిషోర్ రచించిన పాలపిట్ట దీర్ఘ కావ్య పుస్తక పరిచయ కార్యక్రమం 8న గుడ్లూరు జరుగుతుందని ముప్పవరపు కిషోర్ తెలిపారు. ధమ్మ చక్ర ఫౌండేషన్ అధ్యక్షులు గాండ్ల హరి ప్రసాదు ప్రముఖ బుద్ధిస్టు న్యాయవాది పోకూరి కోటయ్య పాల్గొంటారని తెలిపారు.జయప్రదం చేయాలని కోరారు.

పారిశుధ్య కార్మికురాలు జయమ్మకు

రాష్ట్రపతి కార్యాలయం నుంచి ఆహ్వానం

ప్రజాశక్తి-నెల్లూరు :నగరపాలక సంస్థ భూగర్భ డ్రెయినేజీ పారిశుధ్య కార్మికురాలు వనపర్తి. జయమ్మకు అరుదైన గౌరవం లభించింది. ఈనెల 26న జరిగే గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఢిల్లీలోని జరిగే వేడుకలకు హాజరు కావాలని ఆమెకు ఆహ్వాన పత్రిక అందింది. ఆ ఆహ్వాన పత్రాన్ని మంగళవారం నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ ఆయన ఛాంబర్‌లో జయమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భూగర్భ డ్రెయినేజీ కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఎన్.ఎస్.కె.ఎఫ్.డి.సి. పథకం లబ్ధిదారునిగా జయమ్మ సెప్టిక్ ట్యాంక్ వాహనానికి యజమానిగా ఉంటూ స్వయంకషితో విధులు నిర్వహిస్తూ సహచర పారిశుధ్య కార్మికులకు ఆదర్శంగా నిలవటాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఈ అరుదైన గౌరవాన్ని కల్పించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆలోచనలతో దేశవ్యాప్తంగా అన్ని కార్పొరేషన్లలో గత మూడేళ్లుగా భూగర్భ డ్రెయినేజీ పనులను మానవ రహితంగా, వాహనాల ద్వారా నిర్వహిస్తూ, పారిశుధ్య కార్మికులను ఆయా వాహనాలకు యజమానులుగా అవకాశాన్ని కల్పించడం వల్ల ప్రభుత్వం మంచి ఫలితాలను రాబట్టిందని కమిషనర్ వెల్లడించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 26న గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరంచుకుని రాష్ట్రపతి భవన్ లో ఇవ్వనున్న విందులో పాల్గొనే గొప్ప అవకాశాన్ని కార్మికురాలు జయమ్మ దక్కడం అదృష్టంగా భావించాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ జయమ్మకు అభినందనలు తెలిపారు. కార్యక్ర మంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బందికి వైద్య సేవలు

ప్రజాశక్తి-కందుకూరు

ఎస్‌పి జి కృష్ణకాంత్ ఔదార్యంతో పోలీసు సిబ్బంది సంక్షేమమే ధ్యేయంగా కందుకూరు సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది ,వారి కుటుంబ సభ్యులకు ఒంగోలు రమేష్ సంఘమిత్ర హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని డిఎస్‌పి సిహెచ్‌వి బాలసుబ్రమణ్యం మంగళవారం ప్రారంభించారు. ఈ ఈ వైద్య శిబిరంలో కందుకూరు సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు హాజరై ఉచితంగా పలు రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు.డిఎస్పీ బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ ఇలాంటి వైద్య శిబిరాలకు అవకాశం కల్పించిన ఎస్‌పికి, క్యాంపు నిర్వహణకు సహకరించిన రమేష్ సంఘమిత్ర హాస్పిటల్ యాజమాన్యానికి, డాక్టర్లకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



క్యాలెండర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు :ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా శాఖకు సంబంధించిన 2025 నూతన సంవత్సరం టేబుల్ క్యాలెండర్‌ను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కలెక్టర్ ఓ ఆనంద్‌లు ఆవిష్కరించారు. మంగళవారం నగరంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో, కలెక్టర్ ఛాంబర్‌లో ఈ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మంత్రి, కలెక్టర్‌లు మాట్లాడారు. ఏ పీ ఎన్ జీ జీ ఓస్ అసోసియేషన్ శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు ఆధ్వర్యములో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి రామకష్ణ అసోసియేట్ అధ్యక్షులు ఆంజనేయవర్మ కోశాధికారి ప్రసాద్ రెడ్డి,ఆర్గనైజింగ్ కార్యదర్శి పెంచలయ్య, ఉపాధ్యక్షులు కరుణమ్మ,కష్ణం రాజు,కిరణ్,సతీష్ బాబు,సంయుక్త కార్యదర్శులు గిరిధర్ విజయకుమార్ ఉన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని డిఎంహెచ్ఓ ఛాంబర్‌లో ఏపి హంస జిల్లా, తాలుకా 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టరు సుజాత చేతుల మీదుగా ఈ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

ఐసిడిఎస్ ఫెడరేషన్ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలో మంగళవారం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరిగాయి. ఎంపి అంగన్వాడి వర్కర్స్ అండ్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పేడూరు, తోటపల్లిగూడూరు, కోడూరు సెక్టార్ల వద్ద జెండా ఆవిష్కరణలు జరిగాయి. అంగన్‌వాడీ వర్కర్లు ,హెల్పర్లు,మినీ వర్కర్లు పాల్గొన్నారు. ఐసిడిఎస్ ఏర్పడి 50 ఏళ్ళు అయిన సందర్భంగా ఇందుకూరుపేట అంగన్‌వాడీ సెక్టార్ కార్యదర్శి ఎస్.కె మస్తానమ్మ, ప్రాజెక్టు గౌరవాధ్యక్షులు మారుబోయిన రాజా మాట్లాడారు. 1975 దేశవ్యాప్తంగా 2600 సెంటర్లతో ప్రారంభమై ఐసిడిఎస్‌లో ప్రస్తుతం 14 లక్షల సెంటర్లు, 28 లక్షల మంది అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు మినీ వర్కర్లు ఉన్నారన్నారు.10కోట్ల మంది పేద గర్భిణీలు బాలింతలు, చిన్నపిల్లలకి అనేక సేవలంది స్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పిల్లలు పిల్లల తల్లులు పాల్గొన్నారు.



'ఉపాధి' సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి - లింగసముద్రం

మండలంలోని ఉపాధి హామీ పథకం సిబ్బందికి క్షేత్ర సహాయకులు,సాంకేతిక సహాయకులు రాష్ట్రస్థాయిలో ఆన్ లైన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలోని సమావేశం హాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంచాయతీరాజ్ కమిషనర్ కష్ణ తేజ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో ఉపాధి హామీ పథకం లో చేపట్టనున్న పనులపై దశ నిర్దేశం చేశారు.సరాసరి వేతనం కొలతలు తీయు విధానం ఫారం పనులు చేయుట ఎన్ఎంఎంఎస్ హాజరు పంపుట మేట్ వ్యవస్థ ఏర్పాటు పలు అంశాలపై ఫీల్డ్ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది.లింగసముద్రం ఏపీవో సమీర్ బాషా, వలేటివారిపాలెం ఏపీవో మహేష్, టిఏలు ఎఫ్ఎలు పాల్గొన్నారు.



బిడ్డలను కాపాడండి సారూ..

ప్రజాశక్తి-నెల్లూరు :మలేషియాలో బతుకుతెరువుకు వెళ్లి ఆచూకీ లేకుండా పోయిన తమ బిడ్డల ఆచూకి తెలియజేసేందుకు సహకరించాలంటూ బాధిత తల్లిదండ్రులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను వేడుకున్నారు. మంగళవారం నగరంలోని జనసేన జిల్లా కార్యాలయంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్‌ను కలిసి తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధిత తల్లిదండ్రులు జయమ్మ, పెద్దయ్యలు మీడియాతో మాట్లాడుతూ తాము వనంతోపు సెంటర్‌లో నివాసం ఉంటామని, గడిచిన ఆరు నెలల ముందు తిరుపతి లో దళారిని, చెన్నైలో ఏజెన్సీ నమ్మి పనుల నిమిత్తం మలేషియాకు పంపించామన్నారు. వాస్తవానికి వర్క్ పర్మిట్ లేకుండా తన బిడ్డలు పవన్,సింహాద్రికి పని ఇప్పిస్తానని తీసుకెళ్లి మోసం చేసినట్లు గుర్తించామన్నారు. వారం రోజుల నుంచి ఫోన్ కి అందుబాటులో లేకపోవడంతో తాము తీవ్రమైన మానసిక వేదన అనుభవిస్తున్నామన్నారు. జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడారు. సమస్యను డిప్యూటీ సిఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు. జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ పాల్గొన్నారు.

10న వేలం పాట

ప్రజాశక్తి-నెల్లూరు :ఎపి స్టేట్ బేవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ నెల్లూరు డిపో పరిధిలో పలు ప్రభుత్వ మద్యం దుకాణాల నుంచి తీసుకొచ్చిన వస్తువులను ఉన్నవి ఉన్నట్లుగా వేలం వేయనున్నట్లు డిపో మేనేజర్ ఆయేషా బేగం తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.

ఆశ్రమంలో ఆహారం పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కీ.శే. రెహమాన్ జ్ఞాపకార్థం మెడబలిమి రవికుమార్ మిత్ర బందం, హైదరాబాద్ వాస్తవ్యుల సహకారంతో పట్టణం కోవూరు రోడ్డులో ఉన్న స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల ఆశ్రమంలో పిల్లలకు సాయంత్రం అల్పాహారం అందజేశారు. మధిర శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆదరణ అనాథ వద్ధాశ్రమంలో మధ్యాహ్నం భోజనంఏర్పాటు చేశారు.సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు మాట్లాడారు. సొసైటీ సభ్యులు చీదెళ్ల మణికంఠ, రాజు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యంపై అవగాహన

ప్రజాశక్తి- ఉలవపాడు :ఉలవపాడులో వెలుగు కార్యాలయంలో ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ పరిధిలో కిషోరి వికాసం కార్యక్రమం సి.డి.పి.ఒ టి.అరుణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చాకిచర్ల వైద్యాధికారి డాక్టర్ సింధు పాల్గొని మాట్లాడుతూ కిశోరి బాలికలకు సంపూర్ణ ఆహారం, ఆరోగ్యం గురించి వివరించారు. మండల విద్యాశాఖ అధికారి పి. వెంకటరమణ మాట్లాడుతూ కిశోరి బాలికలు నాణ్యమైన విద్య, మానవ అక్రమ రవాణ గురించి తెలిపారు. సి.డి. పి.ఓ అరుణ మాట్లాడారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు నాగలక్ష్మి, విజయలక్ష్మి, అంజమ్మ ,ఉలవపాడు మండల మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లుఉన్నారు.



'నా కొద్దు ఈ పదవి...!

రెడ్ క్రాస్ చైర్మన్ పి. చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

" మంత్రి పి.నారాయణ రెడ్ క్రాస్‌లోనూ రాజకీయాలు చేస్తున్నారు. తన క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటు కోసం నన్ను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. రాజకీయాల కోసం నేను చైర్మన్‌గా లేను, ప్రజలకు సేవచేయాలనే ఉద్దేశంతో ఉన్నా అందుకే నా చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నా " అని పి. చంద్రశేఖర్‌రెడ్డి ప్రకటించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. నెల్లూరు ప్రజలు నారాయణ ను 73 వేల మెజార్టీతో గెలిపిస్తే ఆయన ప్రజలకు సేవ చేయడం మాని రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. నెల రోజుల నుండి నారాయణ ఆసుపత్రి యాజమాన్యం, నారాయణ వ్యక్తులు ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. 20 రోజుల్లో నేనే రాజీనామా చేస్తానని చెప్పినా అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని, రెడ్‌క్రాస్ సభ్యులను బెదిరింపులకు గురిచేస్తున్నారన్నారు. నారాయణ బెదిరింపులకు తాను రాజీనామా చేయడం లేదని, రెడ్‌క్రాస్‌లో రాజకీయ వివాదాలు ఉండకూడదనే భావనతోనే చేస్తున్నానన్నారు. తాను జగన్‌మోహన్‌రెడ్డితోనే ఉంటానని స్పష్టం చేశారు.

150 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ

- జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మండల పరిధిలో ఇప్పటి వరకు రైతులకు 150 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారిణి సత్యవాణి పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పంటవీధి రైతుసేవా కేంద్రం పరిధిలో రైతులతో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలో సొసైటీ, గ్రోమోర్, ప్రైవేట్ డీలర్లు, రైతు సేవా కేంద్రాల ద్వారా 150 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసినట్లు తెలిపారు. పంటరుణం తీసుకోని కౌలు రైతులు 13వ తేదీలోపు పంటల బీమా చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల నాటిన వరిపొలములూ వెన్ను తీయడం జరుగుతోందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ముందుగా నాటడం వల్ల ఈ పరిస్థితి నెలకొందన్నారు. వక్క పిందెలు రాలడం వల్ల మందు పిచికారి చేసి దిగుబడులు పొందవచ్చునని తెలిపారు. జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయ ఎడిఎ నర్సోజిరావు వరిసాగు యాజమాన్యం, సస్యరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ-పంట నమోదు ప్రాముఖ్యతను గురించి, కిసాన్ డ్రోన్లు, సిహెచ్‌సి ఏర్పాటు, కౌలురైతులు పంట రుణాలు పొందడం తదితర విషయాలపై వివరించారు. ఎడిఎ శేషగిరిరావు, ఉద్యానవన అధికారి సిహెచ్ రాజశేఖర్, ఎంపిఇఒ ఎ.రేణుక, ఎ.ఇంద్రాణి తదితరులున్నారు.


మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : మండలం లోని రేబాల, దామరమడుగు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. బుచ్చిరెడ్డిపాలెం మండలం లోని రేబాల, దామరమడుగు గ్రామాలలో వ్యవసాయ అధికారి ఎం.సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వరి పంటలో వరి వెన్నులు తీసే వ్యవధి కంటే ముందుగా వస్తే ఆ పొలంలో ఒక ఎకరాకు 25 కేజీలు యూరియా 15కేజీల పొటాష్‌ను వారం వ్యవధిలో రెండు సార్లుగా చల్లాలని రైతులకు సూచించారు. పొలంలో ఎలుకల బెడద ఉన్న చోట్ల బ్రోమోడోలియన్ మందును 2శాతం నూకలను 96శాతం నూనెతో కలిపి మందు పెట్టడం వల్ల ఎలుకలను నివారించవచ్చని రైతులకు తెలియజేశారు. విఎఎలు, రైతులున్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలోని బ్రహ్మలదిపాలెం, కొత్తవంగల్లు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారిని సిహెచ్ఎస్ లక్ష్మీ నిర్వహించారు. అనంతరం రైతులకు ఉచితంగా బ్రోమోడైలిన్ మందును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఊరిలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం క్రింద డెమో ఏర్పాటు చేసి రైతులందరికీ ఉచితంగా బ్రోమోడైలిన్ మందును పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో విఎఎ జె.మోర్య, సిహెచ్ వంశీకృష్ణ, రైతు కోడూరు విజయకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం జెపిగూడూరు గ్రామంలో మంగళవారం పొలంబడి కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి విజయలక్ష్మి నిర్వహించారు. ఈ సందర్భంగా జెక్కువల్లి గూడూరు గ్రామంలో రైతులు వేసిన పంటలపై ఎరువులు, పురుగుల మందు, నీటి సామర్థ్యం గురించి రైతులను ఆమె అడిగి తెలుసుకొని వారికి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిణి విజయలక్ష్మి మాట్లా డుతూ పంట నామ పథకం జనవరి 15వ తేదీ వరకు పొడిగించారని, రైతులు కామన్ సర్వీస్ సెంటర్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. రైతులు వ్యవసాయ వివరాల కోసం సంబంధిత విఆర్ఓ, విఆర్ఎ, వ్యవసాయ సహాయకులను, వ్యవ సాయ అధికారులను కలవాలని తెలిపారు.


డాక్టర్ జ్యోతికి సన్మానించిన సిబ్బంది

డాక్టర్ జ్యోతికి సన్మానం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలోని చిరమన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న పిహెచ్ఎన్ నుంచి సిహెచ్ఎన్‌గా ప్రమోషన్ పొంది అనంతసాగరం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీపై వెళ్లిన డాక్టర్ వి.జ్యోతిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె గత ఐదు సంవత్సరాలుగా చిరమన పరిధిలోని 7 క్లస్టర్లలో ఆమె చేసిన సేవలు అమోఘమని, ఆమె యూనిఫికేషన్ చేసిన సేవలు కొనియాడ తగినవన్నారు. అనంతరం చిరమన డాక్టర్ కె.నాగమనాథ్, ఎఎస్‌పేట డాక్టర్ మంజుల, డాక్టర్ వి.సురేష్ బాబు తదితరులు ఆమెకు శాలువాలు కప్పి, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక సచివాలయ సిబ్బంది, కావలి ఎడవల్లి సచివాలయ సిబ్బంది, షేక్ షఫీ ఎంపిహెచ్ఇఒ, వి సలోమి, సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పి, ఆశా వాలంటీర్లు, ఎఎన్ఎంలు, ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభల జయప్రదానికి పిలుపు



ప్రజాశక్తి-ఉదయగిరి : సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు అధికంగా పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం, సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని స్థానిక పట్టణంలోని బ్యాంక్ ప్రభుత్వ కార్యాలయాల అధికారులను పలువురు నాయకులను కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ ఫిబ్రవరి 1, 2, 3వ తేదీల్లో నెల్లూరులో జరిగే మహాసభ కార్మికుల పక్షాన కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాల తదితర నిర్ణయాలపై ఈ మహాసభ సాగుతుందని ఈ మహాసభకు కార్మిక కర్షక ప్రజాసంఘాల నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు వేలాదిగా తరలి రావాలని కరపత్రాలు పంపిణీ చేసి ఆహ్వానించారు. అనంతరం విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు గడ్డం నాగేశ్వరరావు, మధు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శిక్షణ తరగతులు



ప్రజాశక్తి - ఉదయగిరి : 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు అన్ని ఉన్నత పాఠశాలల్లో 100 రోజుల శిక్షణ తరగతులు తప్పనిసరిగా నిర్వహించాలని ఎంఇఓ-2 తోట శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరిలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే 100 రోజుల శిక్షణ తరగతులను పరిశీలన చేసి విద్యార్థులకు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రతి విద్యార్థి ఉదయం సాయంత్రం పూట జరిగే 100 రోజుల శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. ఉపాధ్యాయులతో సకాలంలో సిలబస్ పూర్తి చేయించుకునే బాధ్యత విద్యార్థులదే అని తెలిపారు. విద్యార్థుల సందేహాల నివృత్తికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఉండాలన్నారు. చదువులో వెనకబడిన విద్యార్థులకు రెమిడియల్ తరగతులు నిర్వహించాలన్నారు. సెల్ ఫోన్స్ ఉపయోగించరాదని, పండుగ మూడు రోజులు తప్పితే మిగతా సెలవు దినాలలో కూడా శిక్షణా తరగతులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరి నియోజకవర్గ కేంద్ర స్థానంలో ఉండటంతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాధ్యతగా విద్యార్థులు మంచి మార్కులతో నూటికినూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి.బాలకేశవులు పాల్గొన్నారు.

త్రిసభ్య కమిటీ నియామకం



ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : వవ్వేరు కోఆపరేటివ్ బ్యాంక్ త్రిసభ్య కమిటీ మెంబర్‌గా ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశానుసారం మంగళవారం నియమించారు. కమిటీ చైర్మన్‌గా బుచ్చిరెడ్డిపాలెం పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు దొడ్ల కోదండరామిరెడ్డి సతీమణి దొడ్ల విజయలక్ష్మిని నియమించారు. సభ్యులుగా కాగులపాడుకు చెందిన మాల్యాద్రి, సల్మాన్‌పురం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్ రెడ్డి పేర్లు ఖరారు చేశారు.

'ఉపాధి'ని పకడ్బందీగా నిర్వహించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను పకడ్బందీగా నిర్వహించాలని ఆ శాఖ కమిషనర్ డైరెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ తెలియజేశారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌కు ఉపాధి హామీ ఎపిఓ శ్రీనివాసులు తమ కార్యాలయ సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఆరు నెల్లో చేపట్టాల్సిన పనులపై సమీక్షించారని అనంతరం క్షేత్రస్థాయిలో సిబ్బంది అనుసరించాల్సిన పద్ధతులపై పలు సూచనలు చేశారన్నారు. కార్యక్రమంలో ఇసి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సబ్ స్టేషన్‌లో పరిశీలన

ప్రజాశక్తి-సంగం : సంగం సబ్ స్టేషన్‌ను బుచ్చిరెడ్డిపాలెం సబ్ డివిజన్ విద్యుత్ శాఖ ఎడి సతీష్ సందర్శించారు. పిఎం సూర్యఘర్ పథకం రిజిస్ట్రేషన్ పురోగతి గురించి ఎఇ మస్తానరావును అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ వేగవంతంగా చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుచ్చి సబ్ డివిజన్ పరిధిలో ఎస్సి, ఎస్టి వినియోగదారులకు పిఎం సూర్యఘర్ పథకంకు సంబంధించి ఇప్పటికే 33ల రిజిస్ట్రేషన్లు చేశామని తెలిపారు. ఎస్సి, ఎస్టి వినియోగదారులు పిఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎం సూర్యఘర్ పథకం ఎంతో ఉపయోగకరమన్నారు.


పాలిటెక్నిక్ విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి-కోవూరు : ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జనవరి మొదటి వారం నిర్వహించిన ఇంటర్ కాలేజీయేట్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మేట్ జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో గీతాంజలి పాలిటెక్నిక్ విద్యార్థులు విజయఢంకా మోగించారని కళాశాల కార్యదర్శి ఎన్.సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం కళాశాల ఆవరణంలో విద్యార్థుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కోశాధికారి వై.విజయశంకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువే కాకుండా క్రీడలపై కూడా దృష్టి సారిస్తే మానసిక ఉల్లాసం, క్రీడానైపుణ్యం పెరిగి మేధస్సు మరింత పదునెక్కుతుందన్నారు. ముఖ్యంగా ఆరోగ్యం, నాయకత్వ లక్షణాలు క్రీడాస్ఫూర్తి పెంపొందుతాయన్నారు. తమ కళాశాలలో క్రీడలను ప్రోత్సహించడం ద్వారా విద్యార్థుల మానసిక వికాసానికి కృషి చేస్తున్నామన్నారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో తమ కళాశాల బాలికలు, వ్యక్తిగత ఛాంపియన్ షిప్, బాలురు గేమ్స్ చాంపియన్స్ షిప్, ఓవరాల్ ఛాంపియన్ షిప్ కూడా సాధించారన్నారు. గెలుపొందిన విద్యార్థులు 28, 29, 30 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్, అడ్మిషన్ డీన్ డాక్టర్ టిఎన్‌విఎల్ఎన్ కుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

వైద్య సిబ్బందితో సమీక్ష

ప్రజాశక్తి-సంగం : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, అశోక్ కుమార్ వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాలలో చైనా వైరస్‌పై అవగాహన కల్పించి, ఎవరూ భయాందోళన చెందకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ హెచ్ఎంపివి చైనా వైరస్‌పై ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. చైనా వైరస్ సాధారణ వైరస్ మాత్రమే కోవిడ్ టైమ్‌లో తీసుకున్న జాగ్రత్తలు పాటిస్తే సరిపోతుందన్నారు. ప్రజలు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని, చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



ప్రజాశక్తి-కావలి : కార్పొరేట్ సామాజిక భాద్యతగా తమ ఉద్యోగులు ప్రతీ సంవత్సరం రెండు సార్లు రక్తదానం చేయాలనీ ముందుకు వచ్చారని చేవూరు గ్రామ పరిధిలోని ఇండోసోల్ సోలార్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ మానవ వనరుల విభాగపు అధికారి సింహాద్రి హరీష్ పేర్కొన్నారు. మంగళవారం ఇండోసోల్ సోలార్ కంపెనీలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో 63మంది ఉద్యోగులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సు



ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధిలోని అనుమసముద్రం గ్రామంలో భూ సమస్యల పరిష్కారం కోసం తహశీల్దారు శ్రీరామకృష్ణ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో 9మంది రైతులు వన్ బి అడంగుల కోసం అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ సంబంధిత పొలాలలో సర్వే నిర్వహించి, అనంతరం వన్‌బి అడంగులు మంజూరు చేస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఆర్ఐ మస్తాన్ వలీ, మండల సర్వేయర్ అజీజ్, విఆర్ఓ రాఘవులు, గ్రామ సర్వేయర్లు, అనుముసముద్రంకు పొలాలకు సంబంధించిన రైతులు, టిడిపి నాయకులు పులిమి సుధాకర్ రెడ్డి, నీటి సంఘం నాయకులు నలిశెట్టి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

నేడు బాలికల సంరక్షణపై కార్యక్రమం

ప్రజాశక్తి-బిట్రగుంట : కావలి ఐసిడిఎస్ పరిధిలో ఉన్న కావలిరూరల్, బోగోలు మండలం వారికి 8వ తేదీన దగదర్తి, అల్లూరు మండల మండలాల వారికి 9న వారి మండల హెడ్ క్వార్టర్లలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారని ఐసిడిఎస్ అధికారిణి ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, హెల్త్ డిపార్ట్మెంట్‌వారు, సచివాలయ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీలు, పలుశాఖలవారు పాల్గొంటారన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం ఉదయం 10 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామని ఎంపిడిఒ నగేష్ కుమారి ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొని మండలంలోని సమస్యలను తెలుసుకొని అధికారుల ద్వారా పరిష్కరిస్తారన్నారు. కార్యక్రమానికి అన్నిశాఖల అధికారులు, నాయకులు ప్రజలు తప్పక హాజరు కావాలని కోరారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

- ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీలో పారిశుధ్యం పడకేసిందనే వార్త ప్రచురితమైందని దానికి సోమవారం అధికారులు స్పందించి పంచాయతీలో పారిశుధ్య పనులను చేపట్టారు. దాంతో గ్రామ పంచాయతీ ప్రజలు సంతోషం వ్యక్తం చేసారు. ప్రజాశక్తి దినపత్రికలో సోమవారం వెలువడిన కథనానికి అధికారులు ఎట్టకేలకు స్పందించారు.


ముమ్మరంగా జరుగుతున్న పనులు

ఆదర్శ ఉద్యోగులుగా మహిళా కండక్టర్లు

ప్రజాశక్తి-కావలి

కావలి ఆర్‌టిసి డిపోలో మహిళా కండక్టర్లు ఆదర్శ ఉద్యోగులు గా రానిస్తు న్నారని డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం ఆర్‌టిసి గ్యారేజీలో ఉత్తమ ఉద్యోగుల అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన డిసెంబర్‌లో కావలి డిపో కండక్టర్లకు నిర్దేశించిన బస్సు ఆదాయపు లక్ష్యంలో 106 శాతం సాధించి, కె.రమాదేవి ప్రథమ స్థానం, 105 శాతం సాధించి ఐ.సునీత రెండో స్థానం, 104 శాతం సాధించి కె.సుభాషిణి తృతీయ స్థానంలో నిలిచారన్నారు. వారికి డిపో మేనేజర్ నగదు బహుమతులు అందజేశారు. పురుష కండక్టర్లతో పోటీపడి మహిళా కండక్టర్లు అత్యధిక బస్సు కలెక్షన్ సాధించడంపై తానెంతో గర్వపడుతున్నానని అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కల్పన పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సూపరింటెండెంట్ ఎం.రామకృష్ణ, సెక్యూరిటీ అధికారి కెకె రావు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి.రవిప్రకాష్, ఉద్యోగ సంఘం నాయకులున్నారు.



ప్రోత్సాహకాలు అందజేస్తున్న దృశ్యం

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని కృష్ణం రాజుపల్లి ఎస్‌సి కాలనీలో రాచపూడి నాగేష్ (40) ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మరణించాడు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ పందిటి వెంకట నారాయణ రాజు కాలనీకి చేరుకొని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. దహన ఖర్చులు నిమిత్తం రూ.5వేల నగదును కుటుంబానికి అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటానని, ఏ అవసరమైన ఆయనను కలవచ్చన్నారు. ఆయనవెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.


ఆర్థికసాయం చేస్తున్న సర్పంచ్

మంత్రి ఆనంను కలిసిన 'చంద్రా'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు ఆనం రామ నారాయణ రెడ్డిని టిడిపి నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం అధికార ప్రతినిధి చంద్రా వెంకట సుబ్బనాయుడు కలిసి నూతన సంవత్సరపు, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామనారాయణ రెడ్డికి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలపగా ఆనం కూడా చంద్రా వెంకటసుబ్బ నాయుడును ఆప్యాయంగా స్వీట్ తినిపించారు. వీరితోపాటు మాజీ డిసిసి చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, టిడిపి నియోజకవర్గ నేత తాళ్లూరు గిరినాయుడు, మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డి తదితరులు ఉన్నారు.



రైతుల పంటలను కాపాడాలని వినతి

ప్రజాశక్తి-కావలి

రైతులు వేసిన పంటలను చీడ, పీడల నుండి కాపాడి, పండినపంటకు గిట్టుబాటు ధర లభించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతూ రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆర్.డి.ఒ. కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి మాట్లాడుతూ ప్రాంతంలో ఎక్కువగా కెఎన్ ఏ రకం వంగడాలు వేసి ఉన్నారని, అవి త్వరగా వెన్ను తీసి ఉన్నాయన్నారు. దానివల్ల పంటలు సరిగా ఎదగడం లేదన్నారు. సంబంధిత వ్యవసాయశాఖ వారు కూడా పట్టించుకోవడం లేదని, ఆరోపించారు. వారు పరిశీలన చేసి, పంటలను చీడ, పీడలు ఆశించకుండా తగిన సూచనలిచ్చి, పంటలను కాపాడాలని కోరారు. వ్యాపారులు ఎరువులు, పురుగుమందులు రేట్లు పెంచి అమ్ముతున్నారని ఆరోపించారు. వాటిని రేట్లు తగ్గించి రైతులను ఆడుకోవాలన్నారు. రైతుల పంటకు మద్దతు ధర ఇప్పించి, పందులను ఏరివేసే కార్యక్రమం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యకాసం నాయకులు రాధాకృష్ణయ్య, తుళ్లూరు వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

అభివృద్ధి, సంక్షేమాలే టిడిపి అజెండా

ప్రజాశక్తి-కోవూరు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం లో రాష్ట్రం అభివృద్ధి దిశగా పురోగమిస్తుందని ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాళెం పంచాయతీ పరిధిలోని సాలుచింతల సెంటర్ మసీదు వీధిలో రూ.8 లక్షల 50వేల వ్యయంతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డును ఆమె శంకుస్థాపన చేశారు. అనంతరం వివిధ సమస్యలపై స్థానికుల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం సంక్షేమమే లక్ష్యంగా వినూత్న పథకాలకు శ్రీకారం చుడుతున్న డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు ఆటకం రాకుండా సంక్షేమ పథకాలు అమలు చేసే సామర్థ్యం చంద్రబాబు నాయుడుకే ఉందన్నారు. అప్పుల భారంతో అస్తవ్యస్తమైన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇప్పుడిప్పుడే గాడిన పడుతుందన్నారు. గత ఐదేళ్లలో తట్టెడు మట్టికి కూడా నోచుకోని గుంతల రోడ్ల దుస్థితి సంక్రాంతి నాటికి మెరుగవుతుందన్నారు. రూ.12కోట్ల 50 లక్షలు వెచ్చించి నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టే అభివృద్ధి పనుల నిర్మాణ కార్యకలాపాలలో టిడిపి నాయకులు, కార్యకర్తలు భాగస్వాములు కావాలని కోరారు. అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కోరారు. జిల్లాకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ రిఫైనరీ రాకతో వేలసంఖ్యలో యువతకు ఉపాధి దొరుకుతుందన్నారు. బిపిసిఎల్ లాంటి భారీ పరిశ్రమ నెల్లూరు జిల్లాకు వచ్చేందుకు సహకరించిన ముఖమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా టిడిపి పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, పెన్నాడెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు తిరువూరు అశోక్ రెడ్డి, ఎంపిపి తుమ్మల పార్వతి, ఎంపిటిసి యద్దల పూడి నాగరాజు, తమ్ముడు ఎంపిటిసి కొల్ల సునీల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆగిరేకుల కృష్ణప్రసాద్, జి వి నాగరాజు, కొల్ల ఆదిశేషారెడ్డి, కొల్ల మధురెడ్డి, వహీద్, నాయకులు, కార్యకర్తలున్నారు.





పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి-దుత్తలూరు

రాష్ట్రీయ గోకుల్ మిషన్‌లో భాగంగా మంగళవారం తెడ్డుపాడు గ్రామం సర్పంచ్ బోయపాటి వెంకటరత్నం అధ్యక్షతన పాడి పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం నిర్వహించారు. పశువులకు పరీక్షలు నిర్వహించడం, వాటికి తగిన చికిత్స అందించారు. పాడి రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిపిస్తూ మందులను ఉచితంగా అందించారు. కార్యక్రమంలో ఎంపిటిసి తాళ్లూరి దయానందం నెల్లూరు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఇఒ డాక్టర్ డి.శ్రీనివాస్, చింతలదేవి సిఎల్ఎఫ్ ఫాం ఉప సంచాలకులు డాక్టర్ పెద్దస్వామి పెద్దిరెడ్డిపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ ఎస్.వి.రాఘవేంద్ర, నర్రవాడ ఇన్‌ఛార్జి పశువైద్యాధికారి మధు, పాల ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు దారపనేని చెన్నకేశవలు, పచ్చవ కృష్ణ, పచ్చవ వెంకట రమణయ్య, కొండ్రాజు మాల్యాద్రి, సిబ్బంది అంకి భాస్కర్, రమేష్, వసీం, అమీర్, జావిద్, కేశవ కుమారి, రైతులు పాల్గొన్నారు.

నేడు టిడిపి ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-ఉదయగిరి

వింజమూరు మండలం స్థానిక ఎస్ వి ఎస్ కళ్యాణ మండపంలో బుధవారం జరిగే టిడిపి ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని మంగళవారం మండల కన్వీనర్ చింతలబోయిన బయన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు కాకర్ల సురేష్ హాజరవుతారని తెలిపారు. మండల నాయకులు పార్టీ అనుబంధ సంస్థల నాయకులు మహిళలు నాయకులు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ప్రజల అభిమానం వెలకట్టలేనిది..

- జన్మదిన వేడుకల్లో మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబసభ్యులు తనపై, తన కుటుంబంపై చూపుతున్న అభిమానం వెల్లకట్టలేనిదని, వారి రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదని మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నెల్లూరులోని మేకపాటి నివాసంలో ఆత్మకూరు మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు భారీగా హాజరై ఆయన ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను అందరితో కలసి విక్రమ్ రెడ్డి కట్ చేసి అందరికి పంచిపెట్టారు. మేకపాటికి ప్రతి ఒక్కరూ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో సత్కరించి పూలబొకేలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు ఆశీర్వాదం అందచేసి నిండునూరేళ్ల సుఖంగా ఉండాలని కోరుకుంటున్నామని, ప్రజాసేవలో మరెంతో ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. మాజీ ఎంఎల్ఎ మేకపాటి మాట్లాడుతూ ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో తమ కుటుంబంపై ప్రజలు, వైసిపి నాయకులు చూపుతున్న అభిమానానికి ఎప్పుడూ రుణపడి ఉంటానని, ఆత్మకూరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి, అనుకున్న అభివృద్ధిని సాధించేందుకు అందరి సహకారంతో ముందుకు సాగుతానన్నారు. రానున్న సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని అందరికీ శుభాకాంక్షలు తెలుపుకుంటున్నానని, పాడి పంటలతో ప్రతి రైతు కుటుంబం ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, మండల కన్వీనర్లు, జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీస్థాయిలో పాల్గొన్నారు.


మేకపాటి విక్రమ్‌రెడ్డితో నాయకులు



ముగిసిన క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-కావలి

విక్రమ సింహ పురి యూనివర్సిటీ కావలి జోన్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ మంగళ వారం స్థానిక విక్రమ సింపురి యూనివర్సిటీ కళాశాలలో నిర్వహించారు. ఈ ఫైనల్స్‌కు జవహర్ భారతి కళాశాల జట్టు, విక్రమసింపులు యూనివర్సిటీ కావలి కళాశాల వచ్చాయి. ఈ ఫైనల్స్‌కు ముఖ్య అతిథిగా కావలి క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్, జనసేన రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యుడు సిద్ధు విచ్చేసి, క్రీడాకారులు ఆటలతోపాటు చదువులో కూడా రాణించాలన్నారు. విక్రమసింపురి యూనివర్సిటీ కళాశాల జట్టు విజయం సాధించింది. జట్టుకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.వీరారెడ్డి రెడ్డి బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో టోర్నమెంట్ అబ్జర్వర్ డాక్టర్ పి.ప్రసాద్ రెడ్డి, ఆర్గనైజర్ సెక్రెటరీ మణికంత, పిడిలు శ్రీనివాసులు, తిరుపాలు, సీనియర్ క్రీడాకారులు రమణయ్య, భాస్కర రావు, కొండలు, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ఎపిఒ, ఇసి, టిఎ, క్షేత్రసహాయకులకు ఎంపిడిఒ కార్యాలయంలో ఆన్‌లైన్ ద్వారా శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ శిక్షణలో ఉపాధిహామీ చట్టంపై అవగాహన, కూలీల హక్కులు, రాజీలేని అంశాలు, పనుల కొలతలపై అవగాహన కలిగించేందుకు శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఉన్నతాధికారులు తెలిపారని ఎంపిడిఒ తెలిపారు. రానున్న 6 నెలలకు సంబంధించి కార్యాచరణ ప్రణఆళికలను తయారు చేసుకోవాలని, అంతేకాకుండా గ్రామాల్లో శ్రమశక్తి సంఘాల ఏర్పాటు, సంఘాల వారి కొలతల నమోదుకు సంబంధించి శిక్షణలో తెలిపారు. కనీస వేతనం రూ.300 సరిపడా కొలతలు ఇచ్చి వారికి పూర్తి వేతనం అందించేలా చూడాలన్నారు. 2024-25, 2025-26కు సంబంధించి ప్రతి గ్రామానికి వ్యవసాయ, అనుబంధ పనులకు సంబంధించి ఫారంపాండ్స్‌ను పూర్తి చేయాలని, ప్రతి గ్రామ పంచాయతికి కనీసం 25 ఫారంపాండ్స్, 1 ఫిష్ పాండ్, 1 అమృత్ సరోవర్, 20 రింగ్ ట్రెంచ్‌లు నిర్ధేశించి రానునన 6 నెలల్లో పూర్తి చేయాలన్నారు. 10న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురంలో రాష్ట్రస్థాయిలో 1200లు పశువులు, గొర్రెల షెడ్లను పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతుందని, 11, 12 తేదీల్లో ఈ కార్యక్రమాన్ని పెద్దఎత్తున మండల, గ్రామస్థాయిలో అందరు ప్రజాప్రతినిధులు, అధికారులతో నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎపిఎం శిరీష, ఇసి జానకీ, టిఎలు వినోద్ బాబు, సిహెచ్ రవితేజ, 21 గ్రామాలకు సంబంధించిన క్షేత్రసహాయకులు పాల్గొన్నారు.